తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం

25 ఫిబ్రవరి 2026

పేజీలు : 8

Follow :


## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం!!

- ❍ నిరుపేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా పాలన,ప్రభుత్వం
- ❍ ప్రజలు గతబీ ర్ యస్ పాలకులకు బుద్ధి చెప్పాలి!!
- ❍ అభివృద్ధిలో రాజీ పడేది లేదు!!
- ❍ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** నిరుపేద ఆడబిడ్డ సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కొనియాడారు. మంగళవారం, మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో, సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 99,11, 484 /- (తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగువందల ఎనబై నాలుగు రూపాయలు) విలువ గల చెక్కులను, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై, చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో, ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో 333 రేషన్ కార్డులను అందించామని 824 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని నూతనంగా నమోదైన వారు 34 52 కుటుంబాలు కాగా 47 64 నమోదయాయని తెలిపారు. మండలంలో కొత్తగా రేషన్ కార్డులు 22 152 అందించామన్నారు. పూర్తిగా కుటుంబ సభ్యుల సంఖ్య 63 836 ఉన్నారని తెలిపారు. మండలంలో ప్రతినెల 3,57, 856 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉండి సుల్తానాబాద్ మండలాన్ని భ్రష్టు పట్టించిందని, ఇక్కడ ఉన్న ప్రతి కార్యాలయాన్ని తరలించి ,ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన చరిత్ర గత పాలకులదని అన్నారు. . అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 70% సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని హైదరాబాదు లో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ 26 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిందన్నారు.



## తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**

టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఇన్నో వేషన్ నిర్వహించబోతోందని, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించ డానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు. టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, డి పి ఆర్ ఓ, ఈ డి ఓ , ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

### సీఎం కప్ రాష్ట్ర యోగాసన పోటీల్లో

## కరీంనగర్ జిల్లా ఘన విజయం

### ఐదు పతకాలు కైవసం..

వివరాలు లో పలి పేజీలో



## చట్టవ్యతిరేక చర్యలపై కట్టుదిట్టమైన చర్యలు

- ❑ పెండింగ్ కేసులపై త్వరితగతిన విచారణకు ఆదేశాలు..
- ❑ సాంకేతిక ఆధారాలతో నేరాల నియంత్రణకు ప్రణాళికాబద్ధ చర్యలు..
- ❑ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :** నెలవారి నేరసమీక్ష సమావేశంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ, అడిషనల్ డీసీపీ (అడ్మిన్),ఏసీపీలు, సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్,డివిజన్,జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు, నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ల దాఖలుపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, గతంలో జరిగిన లోపాలు..భవిష్యత్తులో కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడం.. కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని సూచించారు. పాత, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న (యూఐ, పీటీ) కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కేసును పారదర్శకంగా,వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సాక్ష్యాధారాలను బలంగా కోర్టులో సమర్పించి, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గంజాయి అక్రమ రవాణా,రౌడీషీటర్ల చట్టవ్యతిరేక చర్యలను కట్టడి చేస్తే నేరాల నియంత్రణ సాధ్యమవుతుంది. మహిళలు, ప్రజలు ఎలాంటి భయం లేకుండా రాత్రిపూట కూడా పోలీసులపై నమ్మకం, భరోసాతో ధైర్యంగా బయట తిరగగలరు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధతో పెట్రోలింగ్ నిర్వహించాలి. బ్లూ కోట్స్,పెట్రో కార్ సిబ్బంది,పాయింట్ బుక్స్‌ను తనిఖీ చేస్తూ

మిగతా 9లో



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- ❑ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ❑ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ❑ ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- ❑ పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె. అరుణ శ్రీ, డి. వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు, స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని, పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు

మిగతా 9లో

## ఇనుప సామగ్రి దొంగతనం కేసులో ఆరుగురికి రిమాండ్



**గంభీరావుపేటఫిబ్రవరి 24(జనం సాక్షి):**గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామ శివారులో ఉన్న ఎం ఆర్ కే ఆర్ కంపెనీకు చెందిన ఇనుప పైపులు, తలుపులు మరియు ఇతర ఇనుప సామగ్రిని అక్రమంగా అపహరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సుమారు రూ.1 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కార్తిక్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పంగా బాలకృష్ణ, సయ్యద్ అల్తాఫ్, మనోహర్ రెడ్డి అనే ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు కంపెనీ ప్రాంగణంలో నిల్వ ఉంచిన ఇనుప సామగ్రిని రాత్రివేళల్లో దొంగతనం చేసి, అమ్మకానికి ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి దొంగిలించిన ఇనుప పైపులు, తలుపులు మరియు ఇతర ఇనుప వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్కు తరలించినట్లు ట్రాక్టర్ బైక్ గ్యాస్ కట్టర్ మరియు ఐరన్ మెటీరియల్ నీ సీజ్ చేసినట్టు తెలిపారు. ఇలాంటి చోరీలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**గంభీరావుపేట ఫిబ్రవరి 24(క్షణం సాక్షి);** ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల గంభీరావుపేటలో కెరీర్ గైడ్ ఇన్ సెల్ ఆధ్వర్యంలో జాబు మేళా నిర్వహించబడుతుందని కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ గంభీరావుపేట డిగ్రీ పూర్తి చేసుకున్నవారు మరియు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని, తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో ఈనెల 26గురువారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు.26 సంవత్సరాలు మరియు ఆ లోపు వారు అర్హులు మరిన్ని వివరాలకు కళాశాల కెరీర్ గైన సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ 9491598584, కంప్యూటర్ అధ్యాపకులు కృష్ణ ప్రసాద్ 9704118815 సంప్రదించాలని తెలిపారు

## ఐవిఎఫ్ బాధితులకు అండగా ఉంటుంది పదివేల విలువైన ప్రోటీన్ పౌడర్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళల కోసం జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ సూచనల మేరకు పదివేల రూపాయల విలువైన ప్రోటీన్ పౌడర్ ను జిల్లా కార్యదర్శి,జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణికి ఐవిఎఫ్ యువజన విభాగం



నాయకులు ఎర్రం చరణ్ గుప్త, ఎర్రం ఈశ్వర్ గుప్తా సహకారంతో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సమాజంలోని పేదలు,బాధితులకు ఎల్లవేళలా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అండగా ఉంటుందని, ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,ఐవిఎఫ్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మార్గదర్శకత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.మానవ జీవితానికి సేవతోనే సార్థకత ఉంటుందని, ఆ మార్గంలోనే ఐవిఎఫ్ పనిచేస్తు ఒదని అన్నారు. ఈకార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు.ఐదు నిమిషాలు ఆలస్యమైన పరీక్ష హాలులోకి అనుమతి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని 2011 మంది విద్యార్థులు నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.ఈ క్రమంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యా మండలి భారీ ఊరటనిచ్చింది. సాధారణంగా హాల్ టికెట్ పై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం తప్పనిసరి అనే నిబంధన ఉన్నప్పటికీ,ఈసారి విద్యార్థులు ఆన్లైన్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై సంతకం లేకపోయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కాగా ఉదయం 09:05(ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా పరీక్ష హాలులోకి అనుమతిస్తామని తెలిపారు. అయితే అరగంటముందే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని సూచించారు.

## ఘనంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు జన్మదిన వేడుకలు



**ముత్తారం ఫిబ్రవరి 24(జనంసాక్షి)** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలు ముత్తారం మండల కేంద్రంలోని కాసార్లగడ్డ సమీపంలో పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి దుద్దిళ్ళ శ్రీను బాబు సేవలను చేసారని కొనియాడారు.ఏ ఎన్నికలలో అయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించాలని పేర్కొన్నారు.మండల నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేసే నాయకుడు శ్రీను బాబు అని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్ మోహన్ రావు,కమాన్ పూర్ ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,ఏఎంసి డైరెక్టర్ బుచ్చం రావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎడవేన సంపత్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గదం శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి మల్యాల రాజయ్య,మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు కొల విజయ్,మచ్చుపేట గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల పెల్లి కుమార్,వార్డుమెంబర్స్ మేదరి శేఖర్,మల్యాల లక్ష్మీ, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు అమ్ము రవి,ప్రధాన కార్యదర్శి అమ్ము వెంకటస్వామి, బి సి సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రమేష్,కిసాన్ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపెల్లి సురేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపెల్లి రామన్న, తాటిపాముల శంకర్,కశివొజ్జుల చారి,గుడి కొండల్ రెడ్డి,నూనెటి కృష్ణ,చల్ల సది,చల్ల శంకర్,నరెడ్ల సదానందం,కొలిపాక చంద్రయ్య,తాడూరి శ్రీనివాస్, వివిధ గ్రామల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసింది

### దావ వసంత సురేష్



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండలం రామోజీపేట గ్రామంలో నిన్న కురిసిన వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంట మరియు మామిడి తోటలను రైతులు మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో మొక్కజొన్న మరియు మామిడి తోట పంటలకు నష్టం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని రైతులకు సరైన సమయానికి రైతుబంధు నీరు 24 గంటల కరెంటు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. రైతు ద్రోహి ప్రభుత్వం గా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పంట నష్ట పరిహారాన్ని రైతులకు వెంటనే అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ ,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు రామపతి రావు ,రాజేందర్ గౌడ్, ప్రశాంత్ రావు, కన్నక మహేందర్, సత్యం గౌడ్,సంతోష్ రావు, గంగారం, లక్ష్మణ్, రాంరెడ్డి, రైతులు గద్దం మల్లారెడ్డి, నరేష్ మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష దాడిలో పసికందు మరణానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో కులవివక్షతో మహిళపై దాడి చేసి పసికందు మరణానికి సంబంధించిన ఘటన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ముస్తాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర మండల రజక సంఘం మరియు బీసీ, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆ దుర్మార్గులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది.ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు స్పందించి కుల అహంకారంతో బీసీ, దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి రెండు నెలల పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు నమోదు చేయించాలని, రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ ఎస్టీలపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబమైన గణేష్, చంద్రకళలకు ప్రభుత్వపరంగా 50 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని కోరుతూ. ఈ కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరనీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆ బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకు బడుగు బలహీన వర్గాలు ఒక్కటిగా పోరాటం చేస్తామని ఇలాంటి ఘటనలను అన్ని వర్గాల వారు, అన్ని కులాల వారు కూడా ఖండించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రజక మండల సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర కులానికి న్యాయం చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం



**మల్లాపూర్ ఫిబ్రవరి24 (జనంసాక్షి)**వడ్డెర కుల వృత్తికి న్యాయం చేయాలని , వడ్డెరలకు రావల్సిన పనిముట్లను మరియు వాటికి సంబంధించిన సబ్సిడీ ని వడ్డెరలకు అందించాలని కోరుతూ మంగళవారం మండలం కార్యాలయంలో ఎంపీడీఓ అల్వాల శ్రీకాంత్ కు వినతిపత్రం పత్రం అందజేసారు. ఇట్టి విషయం పై అధికారుల దృష్టికి అలాగే వడ్డెరలకు చేందాల్సిన పనిముట్లను , సబ్సిడీ ని మైనారిటీ లకు అందజేసి వడ్డెరలకు తీరని అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి కోరారు. ఈ కార్యక్రమంలో అలెపు నరేష్, దుదుగుల అంజిరాజ్, బోసు రాము, ఓర్సు సంజీవ్, శ్రావణ్,ఏ చంద్రయ్య,, రాజకుమార్, జి పెద్దరాజం, ఏ, రాజాం తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ



**మంథని, (జనంసాక్షి):** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంబీరు శ్రీనివాస్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. కమాన్ పూర్, రొంపికుంట, జూలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 200 ల మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని టెన్త్ పరీక్షల్లో 10/10 సాధించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సందేశం పంపినట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, జిల్లా కార్య దర్శి సయ్యద్ ఇక్బాల్, ఏఎంసి డైరెక్టర్ అబ్దుల్ రఫిక్, సర్పంచ్ లు రంగు సత్యనారాయణ గౌడ్, బంగారు కళ్యాణి మహేష్, గుమ్మడి శ్రీనివాస్, బొంగోని సదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు బొల్లపల్లి శంకర్ గౌడ్, కటకం రవీందర్, మాజీ ఎంపీటీసీ లు శవశంకర్, కటకం నారాయణ, ఉప సర్పంచ్ లు రఫిక్ సోహెల్, గడ్డం రాజ మహేందర్, వార్డు సభ్యులు పంజా సాయిరాం, మెరుగు కుమార్, నాయకులు యూసఫ్ లల్లు, నర్సాగౌడ్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో మహిళ భద్రతపై ప్రత్యేక అవగాహన

**అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలి జిల్లా షీ టీమ్**



**బోయిన్ పల్లి ఫిబ్రవరి 24 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా పోలీస్ శాఖ చర్యలు ముమ్మరం చేసింది. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతిరోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ తెలంగాణా మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్, బోయినపల్లిలో షీ టీమ్ బృందం మంగళవారం విద్యార్థులను ఉద్దేశించి సమావేశం నిర్వహించింది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, మహిళా రక్షణ చట్టాలు, షీ టీమ్ సేవలపై విపులంగా వివరించారు. విద్యార్థులు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా షీ టీమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అపరిచితులతో చాట్ చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్‌తో పాటు ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. మహిళల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని షీ టీమ్ అధికారులు తెలిపారు.

# బిజెపి అధిష్టానాన్ని వెర్రి పుష్పాలను చేస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు పిసిసి జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకుడు గుడుగుల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేణి సందీప్ కుమార్ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి డ్రామాలు చేస్తున్నారని,అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే'దాడి జరిగిందని అబద్ధాలు చెబుతున్నారని,రాజకీయాల్లో గెలవగానే సరిపోదు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని హితవు పలికారు. కానీ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తీరు చూస్తుంటే దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఆరోపించారు. కాలేజీ భూముల కబ్జా భాగోతం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో, తనపై దాడి జరిగిందంటూ కొత్త నాటకానికి తెరలేపారని,సొంత బంధువుపైనే దాడి చేయించడం మీ రాజకీయం అన్నారు. నిజానికి వెంకటరమణారెడ్డిపై ఎవరూ దాడి చేయలేదని. వాస్తవం ఏమిటంటే, ఆయనకు అత్యంత సమీప బంధువు, నిత్యం టచ్‌లో ఉండే వ్యక్తిని చర్చల పేరుతో పిలిపించి, స్వయంగా ఎమ్మెల్యే అనుచరులే ఆయనపై దాడి చేసి కారును ధ్వంసం చేశారని. ఈ నిజాన్ని దాచిపెట్టి, రాష్ట్ర నాయకత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేను పరామర్శించడానికి వస్తున్న నాయకుల చరిత్ర కూడా తక్కువేమీ కాదు. ఒకరు కాలేజీ భూముల కబ్జాకోరు అయితే, మరొకరు ఇంకో విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అని. ఇలాంటి వ్యక్తులు పక్కన చేరి నీతులు చెబుతుంటే కామారెడ్డి ప్రజలు నవ్వుకుంటున్నారు అని అన్నారు. పొద్దున గుళ్ళు గోపురాలు అంటూ మత రాజకీయాలు చేయడం తప్ప, నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడితే నోరు పడిపోతుందా అని ప్రశ్నించారు. ప్రజానాయకుడిపై విమర్శలా ఓడినా గెలిచినా, కరోనా కష్టకాలంలోనూ, వరదల్లోనూ ప్రజల వెంటే ఉంటూ అండగా నిలిచే మా నాయకుడిని విమర్శించే స్థాయి మీకు ఉందా అని ధ్వజమెత్తారు. ఆయనకు పదవులతో సంబంధం లేదని, ప్రజల గుండెల్లో చోటు ఉందన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు మహేందర్ రెడ్డి తప్ప, కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వ్యక్తి వచ్చాడని నిరూపించగలరా అని నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి మేము సిద్ధం అన్నారు. మీ గ్రాఫ్ పడిపోతోందని, అవినీతి చిట్టా బట్టబయలవుతుందని భయపడి ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని. బాధితులు ఒక్కొక్కరుగా ధైర్యంగా ముందుకు వస్తున్నారని. మీ అవినీతి సామ్రాజ్యం కూలిపోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పిచ్చి వేషాలు వేస్తే ప్రజలు మిమ్మల్ని మళ్ళీ అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వరని. ఇదే మీకు మొదటి మరియు చివరి ఎమ్మెల్యే పదవి అవుతుందని హితవు పలికారు.

# కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

## బిఆర్ఎస్ వి నాయకులు కంచర్ల రవి గౌడ్

## ఏ.పి.మంత్రి సుభాష్ దిష్టిబొమ్మ దగ్ధం



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద మంత్రి సుభాష్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి, పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేతపై విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. తెలంగాణను ద్రోహించిన పార్టీలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, రాష్ట్ర గౌరవాన్ని అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. కేసీఆర్ గురించి మాట్లాడే ముందు తన రాజకీయ స్థాయి తెలుసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి సుభాష్‌ను డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి ప్రయత్నానికి తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, ఆరెల్లి వినయ్, కుమార్, రాకేష్ నాయక్, సాయికుమార్,మహేష్ ,ఎండి అజ్జు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం కేంద్రంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సోదరులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదానం చేసి రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీ, పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ చైర్ పర్సన్ శ్రీరామ్ బట్ల సంతోషిని , రాష్ట్ర విద్యుత్ బోర్డ్ సభ్యుడు శశి భూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ తదితరులు మాట్లాడుతూ.. స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయ సాదనలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తోడుగా సోదరుడు శ్రీనుబాబు నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో తోడు ఉంటున్నారని వారు గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పని చేస్తూ,ఆపదలో ఉన్న వారికి ఆపద్బనీదవుడు దుద్దిల్ల శ్రీను బాబు అని అన్నారు. అర్ధరాత్రి యువతకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న నిస్వార్ధ సేవకుడు శ్రీనుబాబు అని వాడు కొనియాడారు.

# ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు

## జన్మదిన వేడుకలు



**కమాన్ పూర్ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనస భ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు టీపీపీసీ ప్రధాన కార్యదర్శి దుద్ది ల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను మంగళవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ సయ్యద్ అన్వర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో శ్రీనుబాబు బర్త్డే కేక్ ను కాంగ్రెస్ నాయకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు ఎస్సీ, బీసీ సెల్ నాయకుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో

## ఇందూరు ప్రైమరీ పాఠశాలలో ట్రాఫిక్ పై అవగాహన



**బోధన్, ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం రాకాసీపేట్ లోని ఇందూరు ప్రైమరీ పాఠశాలలో మంగళవారం నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన సదస్సులో భాగంగా అరైవ్, అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా పిల్లల ద్వార వారి తల్లి తండ్రులకు తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపల్ సుధారాణి, ట్రాఫిక్ ఆర్ఐ వినోద్, ఎస్సై మహేష్, షీ టీం సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష**

బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిస్తున్న బోధన్ లోనీ గాంధీనగర్ కాలనీకి చెందిన షేక్ షబ్బీర్ కు బోధన్ పోలీసులు స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి ముందు హాజరు పరచగా షేక్ షబ్బీర్ కు ఐదు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. మద్యం త్రాగి వాహనాలు నడపరాదని ప్రమాదాలకు గురి కావొద్దని, తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని పట్టణ సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు.

# గ్రామపాలనకు శిక్షణా తరగతులు దోహదపడతాయి

## బోధన్ ఎంపీవో యెల్లం వేణు




**బోధన్, ఎడపల్లి, ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ) :** గ్రామ పాలనకు వార్డు మెంబర్లకు అందిస్తున్న శిక్షణ ఎంతో దోహదపడుతుందని బోధన్ మండల పరిషత్ అధికారి యెల్లం వేణు స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామాల వార్డ్ మెంబర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంకు సర్పంచులు, ఉప సర్పంచులతో కలిసి అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఇందుకు వార్డు మెంబర్లు ఐదు రోజులు తీసుకున్న శిక్షణను గ్రామ అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించి ప్రజాపాలన చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు ఎస్ గంగాధర్, రవి ప్రకాష్ రెడ్డి, మసూద్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.ఎడపల్లిలో ప్రారంభమైన శిక్షణ తరగతులు కాగా, ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల వార్డ్ మెంబర్లకు మంగళవారం శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శ్రీనివాస్ వార్డ్ మెంబర్లకు ప్రజాపాలనపై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్, ఆయా గ్రామాల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# పాఠశాలకి 43 ఇంచుల టీవీ బహుకరుణ

## సర్పంచి ఆకుల సుజాత రాజేందర్



**కథలాపూర్, ఫిబ్రవరి 24(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని ఎంపీ యుపిఎస్ పోసానిపేట పాఠశాలకు గ్రామ ప్రథమ పౌరుల ు అయినా ఆకుల సుజాత రాజేందర్ గార్లు 43 ఇంచుల ఎల్ఈడి టీవీ ని విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులను సృజనాత్మకతను వెలికి తీసే విధంగా పోటీకి తట్టుకునే విధంగా మన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కూడా నిలవాలని దాదాపు 20 వేల విలువగల టీవీని బహుకరించారు దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండేటి రవికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం రాజేందర్ వార్డు సభ్యులు తిరుపతి అశోక్ బత్తుల అశోక్ ఆంజనేయులు భాస్కర్ రెడ్డి సంగీత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాలూర మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా :మేదరిమెట్ల సతీష్

## ప్రధాన కార్యదర్శిగా దొండేటి భాస్కర్ రెడ్డి




బోధన్, ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ) : సాలూర మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కొప్పర్తి క్యాంపు సర్పంచ్ మేదరిమెట్ల సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం సాలూరు మండల సర్పంచులు నిర్వహించిన సమావేశంలో సాలూర మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా, కొప్పర్తి క్యాంపు సర్పంచ్ మేదరిమెట్ల సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సాలూర క్యాంపు సర్పంచ్ దొండేటి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా సర్పంచులు కార్యవర్గ మెంబర్లుగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మేదరిమెట్ల సతీష్ మాట్లాడుతూ, సాలూర మండల పరిధిలోని సర్పంచుల సమస్యల పరిష్కారంకు పూర్తి సహకారాన్ని అందిస్తానని స్పష్టం చేశారు. అధికారులకు, నాయకులకు సమన్వయంగా పనిచేస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన వివరించారు. గ్రామాల సర్పంచులు తమ గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని నిధుల విషయంలో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు తీసుకుంటానని మేదరిమెట్ల సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చింతం నాగయ్య, రావుబ గంగాధర్, మర్కల్ శివకుమార్,తూము అంజమ్మ, సొక్కం లావణ్య రవి, శీలం మహేందర్ రెడ్డి, నర్మద సంతోష్ రెడ్డి, బేగరి అరుణ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్ర స్థాయి ఉషు క్రీడా పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారుల ప్రభంజనం



**గంభీరావుపేట ఫిబ్రవరి 24(జనం సాక్షి);**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామానికి చెందిన సైమా అకాడమీ క్రీడాకారులు తమ సత్తా చాటారు. ఈ నెల 20 నుండి 23 వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్ లో జరిగిన ఉషు రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలలో గంభీరావుపేట క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. అని అకాడమీ కోచ్ విక్రం తెలిపారు. జూనియర్ గర్ల్స్ విభాగం లో -45 కెజి విభాగం లో కోల అక్షిత రజత పథకం 48 కెజి విభాగం లో నర్సుపల్లి అశ్విని కాంస్య పథకం బాలుర విభాగం లో 56 కెజి విభాగం లో ఎం. ప్రణయ్ రజత పథకంరాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించిన క్రీడాకారులకు రాష్ట్ర అధికారులు ప్రశంస పత్రాలతో పాటు పథకాలు అందజేశారు. గ్రామా స్థాయి నుండి వెళ్లిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో మెరవడం తో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులను రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడా అధికారి అజ్మీరా రాందాస్ , గంభీరావుపేట మండల క్రీడా కన్వీనర్ బార బాను , గంభీరావుపేట మండల వ్యాయమ ఉపాధ్యాయ బృందం జిల్లా వివిధ క్రీడా సంఘాల అధ్యక్షా కార్యదర్శులు అభినందించారు. పథకాలు సాధించడానికి కృషి చేసిన విక్రం ని ప్రత్యేకంగా అభినందించారు

# కస్తూరిబా విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**రామగిరి, ( జనంసాక్షి ) :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా రామగిరి మండలం పన్నూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థినులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు, ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరు కాగా పన్నూర్ గ్రామ యువజన అధ్యక్షుడు ఏరావేణి అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 మందికి పైగా ఇంటర్, పదవ తరగతి విద్యార్థినులకు ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్‌లు, పెన్సిళ్లు అందజేశారు.

# బోయినపల్లి మండలంలో అక్రమ మట్టి తరలింపు

## జెసిబి రెండు ట్రాక్టర్లు సీజ్ కేసు నమోదు



**బోయినపల్లి, ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**మంగళవారం తెల్లవారు జామున బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక జె సి బి, రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వాహనాలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, తరలింపులు చేపట్టడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు.

# డ్రింక్ అండ్ డ్రైవ్‌లో పలుఉరి పై కేసులు



**కథలాపూర్, ఫిబ్రవరి 24(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామ సబ్ స్టేషన్ దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన కథలాపూర్ ఎస్ ఐ.రవి కిరణ్ మరియు కానిస్టేబుల్ మధు, శ్రీనివాస్ నాయక్,శ్రీనివాస్, ఇన్నారెడ్డి, దాదాపుగా 3 గంటల పాటు డ్రింకు అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించిన వారికీ జరిమానా విధించండం మరియు మైనారు వాళ్ళకి బైక్ ఇవ్వవద్దని పలువురికి సూచనలు ఇయ్యడం జరిగింది.

# 19వ వార్డును సందర్శించిన చైర్ పర్సన్



**హుజురాబాద్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి ) :**హుజురాబాద్ మునిసిపాలిటీలోని 19వ వార్డును మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని సందర్శించారు. వార్డులో నెలకొన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాడు లో ఉన్న సమస్యలన్నిటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులకు సకాలంలో మెనూ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజ్ కుమార్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# అవినీతిని ప్రశ్నిస్తే బిజెపి పార్టీ కార్యాలయం పై దాడులా!!

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్యకర్తలుగా పోలీసులు వ్యవహరిస్తారా!!
- నాడు బి.ఆర్.ఎస్ నేడు కాంగ్రెస్ అధికార దాహంతో దాడులకు పాడుతున్నారు!!
- పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ధ్వజం!!



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** అధికార దాహంతో, అధికారం ఉంది కదా అని అవినీతిని ప్రశ్నించిన బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై పైశాచికంగా వ్యవహరించి బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని, సీఎం రేవంత్ రెడ్డి ఇంకా ఎన్ని దాడులు చేస్తావో చూస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్టీఏ ద్వారా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బయట పెడితే అక్రమ కేసులు పెట్టడం ఏంటని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి లో షబ్బీర్ అలీ అనేక అవినీతి అక్రమాలు, భూ కబ్జాలకు పాల్పడ్డారని న్యాయబద్ధంగా బయటపెట్టిన ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పై కేసులు పెట్టడం సరైనది కాదని దానిని ప్రశ్నించేందుకు వెళుతున్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ను అడ్డుకొని గృహ నిర్బంధం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నీచ సంస్కృతికి, గుండాపాలనకు అద్దం పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు బిజెపి పార్టీ వారే ఉన్నారని ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని రానున్న 2029 లో బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అప్పుడు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో 9 సంవత్సరాలు బి.ఆర్.ఎస్ వ్యవహరించిన తీరుకు మించి ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పోలీసులు సైతం కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల పని చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో చేస్తున్న అరాచకాలు అన్ని రికార్డు చేసి పెట్టుకుంటున్నామని తిరిగి, ఇంతకు ఇంత ఇరు పార్టీల వారు అనుభవించాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. ఎన్నికలలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రౌడీయిజం చెలాయించిందని దానికి నిదర్శనమే ఎంపీ ధర్మపురి అరవింద్ సాక్షాత్తు ఎన్నికల జరిగే ప్రాంతాలకు వెళ్లి అధికారులతో గొడవకు దిగారని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని దేశవ్యాప్తంగా బిజెపి పాలలను ప్రజలు కోరుకుంటున్నారని వచ్చేవి బిజెపి రోజులేనని తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో కరీంనగర్ మేయర్ పీఠాన్ని బిజెపి కైవసం అయ్యిందని, మున్సిపల్ ఎన్నికల్లో సుల్తానాబాద్, పెద్దపల్లి లో బిజెపి అన్ని వార్డులలో పోటీ చేసి గట్టి పోటీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలుపాలన్నారు. గుండాయిజంతో బిజెపి విజయాలను ఆపలేరని, రానున్న మూడు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి విజయ దంక మోగిస్తుందని, నరేంద్ర మోడీ అమిత్ షా వంటి బడా నాయకులు తెలంగాణపై దృష్టి సారించారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కాషాయ జెండా ఎగురడం ఖాయమని, కర్రె సంజీవరెడ్డి జోస్యం చెప్పారు. బిజెపి విజయాలను రానున్న రోజులలో ఎవ్వరు ఆపలేరని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ఇతర పార్టీలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణారావు గుండాయిజాన్ని పెంచి పోషిస్తున్నారని, రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని కర్రే సంజీవరెడ్డి స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, బిజెపి సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మెండే శంకరయ్య, ఎల్లంకి రాజు, కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, ఎర్రం సంతోష్ రెడ్డి, మహేష్ పటేల్, వలస సాయి, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు 2వ దశ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ముగింపు

**- వీర బుచ్చయ్య. (జిల్లా పంచాయతీ అధికారి)**



**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** పెద్దపల్లి లోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల లో మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన రెండో దశ 5 రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో, అంతర్గాం, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, మంథని, ముత్తారం (మంథని) మరియు రామగిరి మండలాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై, సర్పంచులకు కోర్సు పూర్తి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “సర్పంచ్‌గా ఎన్నిక కావడం ఒక ఆశీర్వాదం. రాబోయే ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వీర బుచయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శిక్షకులుగా డీఎల్పీఓ పెద్దపల్లి శ్రీమతి దేవకి దేవి, డీఎల్పీఓ మంథని శ్రీ కోమురయ్య, టీఓటీలు (టి ఓ టి ఎస్), ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ద్వారా సర్పంచులకు పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల నిర్వహణపై అవగాహన కల్పించబడింది.

## నవజాత శిశువులకు అత్యుత్తమ చికిత్స డాక్టర్ కే శ్రీధర్,సూపరిండెంట్



పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళ ప్రైవేటు ఆసుపత్రిలో ఈ నెల 6న ప్రసవము చేయించుకోవడం జరిగిందనీ. ఈ మహిళకు నెలలు నిండక బరువుతక్కువగా ఉన్న కవల పిల్లలు జన్మించారు. నెలలు నిండక బరువుతక్కువ గా పుట్టడం వల్ల ఆ పిల్లలకు శ్వాసక్రియ లో ఇబ్బంది తలెత్తడం వల్ల ఊపిరి తీసుకోవడం కష్టంగా మారింది మరియు చాలా వేగంగా ఊపిరి తీసుకోవడం జరిగింది కావున శిశువులను పెద్దపల్లి మాతాశిశు హాస్పిటల్ లో అడ్మిట్ చేశారని సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ వాసు దేవ రెడ్డి , పిల్లల వైద్యుడు నేతృత్వంలో పిల్లల వైద్యులు డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన మరియు డాక్టర్ మహేష్ ఈ ఇద్దరు పిల్లలకి (సిపి ఏపీ)అనే పరికరం ద్వారా ఆక్సిజన్ అందిచడం వల్ల శ్వాసక్రియ క్రమంగా మెరుగుపడిందన్నారు. ఇన్ఫెక్షన్ రాకుండా తగు జాగ్రత్తలతోపాటు అవసరమైనా ఆంటిబయోటిక్ మరియు గ్లూకోస్ లతో శిశువులు పూర్తి గా కోలుకున్నారు. తల్లి పాలు, కంగారు మదర్ కేర్ మరియు అవసరమైన మిల్క్ సప్లీమెంట్స్ తో క్రమ క్రమంగా బరువు కూడా పెరిగారన్నారు. 19రోజుల అడ్మిషన్ తరువాత ఈరోజు ఆరోగ్యశీగా డిశ్చార్జ్ చేశారనీ తెలిపారు. మరియు మా నర్సింగ్ సిబ్బంది ఆ తల్లికి అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. మళ్ళీ నెల నెల చెకప్స్ కోసం ఎప్పుడూ రావాలో కూడా చెప్పడం జరిగింది. కావున ఆ నవ జాత కవల శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన పైన పేర్కొన్న పిల్లల వైద్యులను,(ఎస్ ఎన్ సి యు) సిబ్బంది ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.



## నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నూతన కౌన్సిలర్లు 1 వ వార్డు ఈర్ల స్వరూప- శేఖర్, 5 వ వార్డు కౌన్సిలర్ గరిగే శోభారాణి- శ్రీనివాస్, 12 వ వార్డు కౌన్సిలర్ అమీరిశెట్టి శ్రావణి,రాకేష్, 15 వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల-రవి లను సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుకున్న 1986-87 యస్ యస్ సి బ్యాచ్ మిత్రులు ఘనంగా శాలువాలతో సత్కరించీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధుల సుగుణాకర్, సామల రాజేంద్ర ప్రసాద్, బండారి శ్రీనివాస్, ఇప్పకాయల భూమయ్య, కామని వెంకటేశం, ఎర్రోజు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ రావు, మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- సీఎస్ కె.రామ కృష్ణ రావు**

**- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**- పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

**- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**



పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిసమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి విద్యానికేతన్ యొక్క ఆనందోత్సవ్-2026 వేడుక



- ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా వేడుకలు
- జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్-రజిని దేవి

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్, పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో "ఆదివారం ఆనందోత్సవ్" వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యాసంస్థల అధినేత అలంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనం చేసి వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమం ఆద్యంతం విద్యార్థినీ విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శనలతో అట్టహాసంగా సాగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ప్రేక్షకులు సుమారుగా 4000 పైచిలుకు హాజరై కార్యక్రమాన్ని ఆస్వాదించి పిల్లలను ఆశీర్వదించారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన వివిధ అకాడమిక్ మరియు సహపాఠ్య కార్యక్రమాలను దృశ్యరూపంలో ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ 19వ సంవత్సరంలోకి అడిగిడుతున్న గాయత్రి విద్యానికేతన్ పోషకుల శ్రేయోభిలాషుల మిత్రుల యొక్క సహాయ సహకారం మరియు ఆధార అభిమానలతో సాధ్యమైంది అని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కరెస్పాండెంట్ రజనీ దేవి మేడం విద్యార్థులు జీవితంలో సానుకూల దృక్పథం (పాజిటివ్ ఆటిట్యూడ్) అలవాటు చేసుకుని నిరుత్సాహానికి లోనుకాకుండా ఉత్సాహంగా ముందుకు సాగాలని సూచించారు. కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని ఆమె ప్రేరణాత్మక సందేశం అందించారు. 9వ తరగతి విద్యార్థులు ఆలపించిన స్వాగత గీతం, 8వ తరగతి విద్యార్థుల కాళీమాత నృత్యం, 5వ తరగతి విద్యార్థుల భయంకొలిపే నృత్యం, రైతుల కష్టాలను ప్రతిబింబించే ప్రదర్శన, "ఆపరేషన్ సింధూర్" అంశంపై రూపొందించిన నృత్యరూపకం మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక విభాగం విద్యార్థుల తల్లులు కూడా నృత్య ప్రదర్శనలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే, కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు గాయత్రి విద్యానికేతన్‌లో చేరిన తర్వాత వారి విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం ఎలా అభివృద్ధి చెందిందో తమ మాటల్లో వివరించడం అందరినీ ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ,గాయత్రి విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల పేరెంట్స్, విద్యార్థినీ విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు, విద్యార్థుల సంబరాలు అంబరాన్నంటాయి.




## పెద్ద రాత్ పల్లి గ్రామానికి చెందిన శిశువుల మిస్సింగ్ కు పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి కి సంబంధం లేదు

**- డాక్టర్ కే శ్రీధర్ (సూపరిండెంట్)**



పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లి గ్రామంలో శిశువులు మిస్సింగ్ సమాచారం అందిన వెంటనే స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య శాఖ ఉద్యోగులు గ్రామం లో విచారణ జరిపారనీ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. మిస్సింగ్ అయినట్లుగా చెప్పబడుతున్న పిల్లలు వారి తల్లిదండ్రుల వద్ద ఉన్నారనీ శిశువులను, తల్లిదండ్రులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టడం అయినది. కమిటీ వారి ఆదేశాల ప్రకారం శిశువుల సంరక్షణ నిమిత్తం కరీంనగర్ లోని శిశుగృహ కి తరలించటం జరిగిందన్నారు .సంఘటన విషయమై పూర్తి వాస్తవాలు తెలుసుకోవడానికి విచారణ జరపండి అని పోలీసు వారికి ఫిర్యాదు చేయనైనది. ప్రస్తుతం విచారణ జరుగుతున్నది. ఈ సంఘటన కి పెద్దపల్లి మాత శిశు హాస్పిటల్ కి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఏ పేషెంట్ ఎలాంటి సేవలకు హాస్పిటల్ ను సంప్రదించిన చికిత్స చెయ్యడం మా బాధ్యత పుట్టిన ప్రతి శిశువును మేము వాళ్ళ పేరెంట్స్ కి అందచేసి సంతకం తీసుకోవడం జరుగుతుందన్నారు. పూర్తి రికార్డ్స్ మా వద్ద ఉన్నాయన్నారు.

## పెద్దపల్లి ఎసిపి, సీఐ, ఎస్ఐ లను కలిసిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య





**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ , ఎస్సై లక్ష్మణ్ రావు లను మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ గా ఎన్నికై మొదటిసారి ఏసిపి కార్యాలయానికి వచ్చిన మల్లయ్యను ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావులు చైర్మన్ మల్లయ్యను పూల బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీబీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులకు సహకరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పరిపాలన అందజేయాలని మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను కోరారు. పెద్దపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పతంలో నడిపించేందుకు ఏసీపీ తో పాటు పోలీస్ అధికారులు తగిన సూచనలు ఇస్తూ తమ వంతు సహకారం అందించాలని ఏసిపి గజ్జి కృష్ణను మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య కోరారు.

## అనారోగ్యంతో మృతి

### భౌతికకాయాన్ని రామగుండం వైద్య కళాశాలకు

**- సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్ - సర్పంచ్ తొగరి సంపత్**



**పెద్దపల్లి,ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం గుర్రాంపల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల రామచంద్రం (68) సం. అనారోగ్యం తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ఎవరు కుటుంబ సభ్యులు, బంధువులు లేకపోవడంతో అనాధ అయిన రామచంద్రం భౌతికయాన్ని గుర్రంపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్, గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఆధ్వర్యంలో రామగుండం మెడికల్ కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఉపయోగపడుతుందని రామచంద్రం భౌతికకాయాన్ని తరలించడం జరిగిందన్నారు. వారిని రామస్తులు, వైద్యులు, అభినందించారు.

## అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

**- ఆర్ ఆర్ బీ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్ ఢబీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి,మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## మహిళల రక్షణ కై ప్రత్యేక చట్టాలు

**- మహిళ సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయ అరుణ**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** మహిళల రక్షణ కై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చాయని వాటి పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయ అరుణ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచ్ లకు రెండో విడత శిక్షణ లో బాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దయ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 181, 14567, 155326, 15 100 ల గురించి నూతన సర్పంచ్ లకు వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సతీష్,అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** ఎద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డులో డాక్టర్ కె వి రావు . గ్యాపాకర్థం కామన్ నిర్మాణం శంకుస్థాపన చేసిన తదుపరి 22 వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప – రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ముందుగా 22 వ వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ మరియు కౌన్సిలర్లు శ్రీకాంత్,కొమ్ము సుధాకర్,అమ్రేశ్, కమల్, గుజ్జుల కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారం కోసం జీఎంకి వినతి

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించేలా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కి తెలుపాలని ఏరియా జీఎం బండి వెంకటయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం జీఎం కార్యాలయ ఆవరణలో జీఎంని కలిసి సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎంఓఏఐ సింగరేణి శాఖ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాలుగా అధికారుల సమస్యలు పరిష్కరించబడడం లేదని, కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా పే అప్‌గ్రేడియేషన్ అమలు చేయాలని, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంభందిం పీఆర్‌పీ కోల్ ఇండియాలో రెండు సంవత్సరాల ముందే చెల్లించినా, సింగరేణిలో ఇంకా చెల్లించలేదన్నారు. కోల్ ఇండియా కంపెనీలో చెల్లించుచున్న అన్ని భత్యాలు సింగరేణి అధికారులకు



చెల్లించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలు అధికారులకు కూడా అమలు చేయాలని కోరారు. వివిధ పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, చార్జీషీటు విచారణలను పారదర్శకంగా నిర్వహించి త్వరితగతిన ముగించాలని కోరడం జరిగిందన్నారు. ఈ సమస్యలు త్వరలో పరిష్కరించబడకపోయిన సందర్భంలో కార్యాచరణ ప్రకటించి, ఆందోళనలు తీవ్రతరం చేయడం జరుగుతుందన్నారు.. ఈ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఆర్జీ-2 ఏరియా అధ్యక్షులు మాలోత్ రాముడు, ఏజియం (పర్సనల్) అరవింద్ రావు, ఐఈడి ఏజియం చంద్రశేఖర్, ఈఅండ్ఎం ఏజియం సుజన్ మెహ్రా, ఏరియా కార్యదర్శి సంజీవ్ కుమార్, ప్రాజెక్ట్స్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ రాజాజీ, ఎఫ్అండ్ఏ అధికారి రామచంద్ర, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ జే. సునీత, అకౌంట్స్ ఆఫీసర్ హిమవర్ష, ఐటి మేనేజర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** పట్టణములోని 18వ డివిజన్ హనుమాన్‌నగర్‌కు చెందిన శ్యామల భాగ్యలక్ష్మికి సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం డివిజన్ కార్పోరేటర్ దేవనపల్లి చక్రపాణి అందజేశారు. రామగుండం నియోజక వర్గ శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సూచనల మేరకు హనుమాన్‌నగర్‌కు చెందిన మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట రాజేష్, మారం కుమార్ ఉన్నారు.

## సీసీ రోడ్డు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

### - మాజీ కౌన్సిలర్ పసెడ్ల మమత సంపత్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సుగ్లాం పల్లిలో భరత్ నగర్





ఎస్సారెస్పీ కెనాల్ ఎడమవైపు ఇప్పటికే సిసి రోడ్డు నిర్మాణం జరిగిందని, కుడి వైపు కూడా సిసి రోడ్డు వేస్తామని ప్రజల ఇండ్లు బాత్రూంలు గోడలు కూల్చి వేసేందుకు కుట్రలు చేస్తున్నారని, మాజీ కౌన్సిలర్ పసేడ్ల,మమత సంపత్ ఆందోళన వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కానీ టెండర్ కానీ కాలేదని, తెలిపారు. సీసీ రోడ్లు నిర్మాణం చేయాలి కానీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇండ్లు బాత్రూం లు గోడలు పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## లారీ అసోసియేషన్ లో బగ్గుమన్న వర్గ విభేదాలు!!

### - బాహా బాహీకి దిగిన వైనం!!

### - పోలీసులను ఆశ్రయించిన ఇరువర్గాల అసోసియేషన్ నాయకులు!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ లో వర్గ విభేదాలు భగ్గు మన్నాయి. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నట్లు సమాచారం. గత కొంతకాలంగా కాల్వ శ్రీరాంపూర్ సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని లారీలు లోడింగ్ అన్ లోడింగ్ చేస్తూ లారీలు పంపిస్తుండగా, కాల్వ శ్రీరాంపూర్ ఐకెపి పెద్ద పల్లికి తరలి రావడంతో కాల్వ శ్రీరాంపూర్ కు పెద్దపల్లి కి చెందిన అసోసియేషన్ లారీలను నడిపిస్తామంటూ పంతం పట్టడంతో సుల్తానాబాద్ పెద్దపల్లి లారీ అసోసియేషన్ ల మధ్య విభేదాలు రాగా, ఒకరినొకరు బాహా బాహికి దిగి గొడవకు దారి తీయడంతో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింప చేసినట్లు సమాచారం. సుల్తానాబాద్ పెద్దపల్లి లారీ అసోసియేషన్ వర్గాల నాయకులు కాల్వ శ్రీరాంపూర్ పోలీసులను ఆశ్రయించారు. కాగా గత కొంతకాలంగా కాలువ శ్రీరాంపూర్ సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోనే వస్తుందని సుల్తానాబాద్ అసోసియేషన్ లారీలే నడపాలని పలువురు సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ నాయకులు పట్టు పట్టడంతో పెద్దపల్లి లారీ అసోసియేషన్ సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ మధ్య వాగ్వివాదం చిలికి చిలికి గాలివానలా తయారై ఇరువర్గాలు దాడులు చేసుకునే పరిస్థితికి వచ్చింది.





## నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఘటన అత్యంత హేయమైన చర్య

### - నిందితులను కఠినంగా శిక్షించాలి

### -బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామంలో అగ్రవర్ణాల అహంకారానికి ఒక రజక కుటుంబానికి చెందిన రెండేళ్ల పసికందు బలికావడం అత్యంత హేయమైన చర్య అని,దీనిని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తీవ్రంగా ఖండించారు.బాదిత కుంటుబానికి మద్దతుగా సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి,జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ కేవలం వంద రూపాయల టికెట్ కొనలేమని చెప్పినందుకు స్థానిక కాంగ్రెస్ సర్పంచ్ మరియు మరికొందరు అగ్రవర్ణ వ్యక్తులు ఒక బీసీ కుటుంబంపై కులం పేరుతో దూషిస్తూ దాడికి తెగబడ్డారని,ఈ క్రమంలో ఒక మహిళ బట్టలు చింపివేయడమే కాకుండా రెండేళ్ల చిన్నారిని కాళ్లతో తొక్కడం వల్ల ఆ పసికందు ప్రాణాలు కోల్పోవడం గుండె తరుక్కుపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి ఘోరం జరిగినా పోలీసులు బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి,పసిబిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులపైనే అక్రమ కేసులు నమోదు చేయడం మరియు నిందితులపై ఇప్పటివరకు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. తక్షణమే నిందితులపై హత్య కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని,నిందితులకు కొమ్ముకాస్తున్న పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ ఘటనపై హైకోర్టు జోక్యం చేసుకుని జుడిషియల్ విచారణ జరిపించాలని, బాధితులకు న్యాయం జరగని పక్షంలో ప్రతి గ్రామం మరియు జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని ఉష హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి లక్ష్మణ్,బొడ్డుపల్లి రామ్మూర్తి,బీసీ జేఏసీ నాయకులు నల్లవెల్లి శంకర్,కొండిసతీష్,అలువాల రాజేందర్, బీసీ జేఏసీ మహిళ అధ్యక్షురాలు సిరవైన స్వప్న, కొమరయ్య, రవి,సాగర్, రాహుల్,రవి, శ్రీను, శ్రావణ్, శ్రీనివాస్,ఆముదాల అరుణ,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** నగర కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్ షాపింగ్ కాంప్లెక్స్‌లో డివిజన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్యలు పాలాభిషేకం చేసి గజమాల వేశారు. అనంతరం ఐఎన్టీయూసీ ఆఫీస్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆనంతరం 40మంది యువకులతో మోగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డివిజన్లో పేదలకి 20మందికి మహిళలకి చీరల పంపిణీ చేసారు. వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్ ఇన్ వన్ గైడ్‌లు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రామగుండం నగర ప్రజల ఆశీస్సులతోపాటు శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, రాష్ట్ర ఐటీశాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆశీస్సులతో మేయర్‌గా ఎన్నిక కావడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు మౌళిక వసతులతోపాటు నగర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, స్థానిక కార్పొరేటర్‌లు బీ. శంకర్ నాయక్, అనుము స్వరూపరాములు, దేవనపల్లి చక్రపాణి, మారెల్లి సుశీలారాజిరెడ్డి, నాయకులు జక్కుల దామోదర్ రావు, దశరథం గౌడ్, వీరారెడ్డి, ఇరికి మహేష్, మాషూక్ రబ్బానీ, రంగు రవి, బొంత తిరుపతి, కర్రీ నవీన్, బత్తిని చిన్న శ్రీనివాస్, బత్తిని ప్రశాంత్, మహేందర్, మేకల సురేష్, బూడిద సమ్మయ్య, షేక్, అఫ్రోజ్, బోగే కిరణ్, అస్లాం, షబ్బీర్, ప్రశాంత్, ఇరికి రాజేశ్వరి, పెరుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా!!

### - పాఠశాలను సందర్శించిన ఆరవ వార్డు కౌన్సిలర్ సాయికిరణ్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** మున్సిపాలిటీ 6వ వార్డులోని ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేస్తానని,6 వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్, స్పష్టం చేశారు. మంగళవారం సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలను,సందర్శించి అక్కడి ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో



ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, మౌలిక వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సమస్యల పరిష్కారం కోసం తగిన కార్యాచరణ, ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తానన్నారు.తదనంతరం ఉపాధ్యాయులు బాకం సాయి కిరణ్ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకుని, వారికి అరటిపండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు న్యాతరి దేవేందర్ కుమార్, ఆరెపల్లి సోహాన్ రాజ్, ఆరెపల్లి కిరణ్, కొండ్ర ప్రణయ్, మామిడిపెల్లి శ్రీకాంత్,ఆరెపల్లి హేమన్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వర్ నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని  కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో  స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓలు గంగయ్య, సురేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, రామగుండం ఏసిపి ఎం రమేష్,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్, డిఎండ ఎచ్ ఓ కె ప్రమోద్ కుమార్,తహసిల్దార్ రాజయ్య, మిషన్ భగీరథ (ఇ ఇ) శ్రీనివాస్, సంబంధిత అధికారులు,చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**ఆర్మూర్,ఫిబ్రవరి 24 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలో అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలక వర్గాన్ని శాలువా,మెమొంటోలు అందజేసి మంగళవారం ఘనంగా సత్కరించారు. ముందస్తుగా మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు,వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి,వార్డు కౌన్సిలర్లను ఆహ్వానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు మాట్లాడుతూ అయ్యప్ప ఫౌండేషన్ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గంలోని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే ఐదు సంవత్సరాలు ఆర్మూర్ పట్టణ ప్రజలకు మెరుగైన పాలన అందించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు పట్టణ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని చెప్పారు. తమ తమ వార్డుల్లో అవసర నిమిత్తం ఫౌండేషన్ ద్వారా పిల్లలకు, విద్యాపరంగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ప్రధానంగా వార్డుల్లో వీధి దీపాలు,డ్రైనేజిలు, రోడ్ల ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఫౌండేషన్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మన నేస్తం బేబీ కిట్టు పంపిణీ

**మల్లాపూర్, ఫిబ్రవరి24 (జనంసాక్షి)**
మండలంలోని సాతారం గ్రామంలో పుట్టినా ప్రతి అడపిల్లకి 2200 రూపాయలు విలువగాల బర్త్ కిట్టును మన నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు రాజేష్ కేసీఆర్ స్ఫూర్తితో కానుకగా ఇస్తున్నట్లు తెలిపారు సాతారం గ్రామానికి చెందిన ఎల్లా నవీన్ నవత దంపతులకు మెట్టుపల్లి లోని సివిల్ హాస్పటల్ లో అడపిల్లా జన్మించిగా సంస్థ సభ్యులు హాస్పటల్ కి వెల్లి బేబీ బర్త్ కిట్టును అందించారు ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్త దాసరి లత,సంస్థ సభ్యులు రాహుల్, నిఖిల్, సతీష్, రంజిత్, శివ, రమేష్, తదితరులు పాల్గొన్నారు



# మైనారిటీ సంక్షేమ శాఖ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ మంగళవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా లో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.కామారెడ్డి జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జయరాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బషీర్, ఆర్ఎల్సీ, విజిలెన్స్ అధికారులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హైవేల పై స్పీడ్ లిమిట్ బోర్డులను స్పీడ్ గన్ లను ఏర్పాటు చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
జిల్లా స్థాయి డిస్టిక్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రోడ్డు భద్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.హైవేలపై స్పీడ్ లిమిట్ బోర్డులను స్పీడ్ గన్ పాయింట్కు రెండు నుంచి మూడు వందల మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలలో కామారెడ్డి పోలీసులు 22 ప్రాంతాలలో రోడ్ సేఫ్టీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్పీడ్ తగ్గించేందుకు రేడియం లైట్లతో డ్రమ్ములు ఏర్పాటు చేయడం, రోడ్డుపైకి వచ్చిన ముళ్లపదార్థాలను తొలగించడం, స్టాపర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు.అదేవిధంగా నేషనల్ హైవే 44 పై కొనసాగుతున్న అండర్పాస్లు మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలపై పోలీసు శాఖ త్వరితగతిన ఏ ఆర్ టి నివేదికలను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జరిగిన ఎన్సి ఓ ఆర్ డి నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశంలో మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా మానసిక వైద్యులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, రోడ్డు రవాణా అధికారి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి తదితర సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.మత్తు పదార్థాలపై యుద్ధం మత్తు పదార్థాల రహిత కామారెడ్డి లక్ష్యంగా ప్రతి శాఖ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ రవాణా , వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, అడిషనల్ ఎస్పీ, ఆర్ అండ్ బి మోహన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# లారీ ఢీకొని భర్త మృతి,భార్య పరిస్థితి విషమం



**ఆర్మూర్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):**
అతివేగంతో లారీ డ్రైవర్ బైకును లారీతో ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు.ఈ ఘటన సోమవారం సాయంత్రం ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ శివారులో విషాదం జరిగింది. ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..ఆర్మూర్ మండలం కోమన్ పల్లి గ్రామానికి చెందిన బండారి గంగాధర్ అతని భార్య బండారి దేవిక బైకుపై ఆర్మూర్ వస్తున్నారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ అతివేగంతో, అజాగ్రత్తగా లారీని నడుపుతూ వెనక నుండి బైకును ఢీ కొట్టాడు. బండరి గంగాధర్ తలపై నుండి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.అతని భార్య బండరి దేవిక బైక్ పై నుండి క్రింద పడడంతో ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి
### సర్పంచ్ గౌతమి వెంకటేష్

**జనం సాక్షి రాయికల్:**
అల్లీపూర్ అంగన్వాడీ సెంటర్ 2 లో ఆరోగ్య లక్ష్మి కమిటీ మీటింగ్ లో పాల్గొన్న సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అంగన్వాడీ సెంటర్స్ అందించే ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించు కోవాలని తెలిపారు. మరియు అంగన్వాడి టీచర్ ఏఎన్ఎం  జ్యోతి మాట్లాడుతూ..7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు బాలా మృతం అందించడం జరుగుతుందని తెలియజేశారు. మరియు అంగన్వాడి టీచర్ మేఘమాల మాట్లాడుతూ....3 సం నుండి 6 సం వరకు పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ ద్వారా ఆహారం, గుడ్లు అందించడం జరుగుతుందని  పేర్కొన్నారు.అనంతరం పిల్లలకు బాలామృతం మరియు ఎగ్స్ పంపిణీ చేసిన సర్పంచ్  ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్రాధ,అంగన్వాడీ టీచర్లు,తల్లులు,పిల్లలుతదితరులు పాల్గొన్నారు.






## మనోచైతన్యలో విద్యార్థులకు అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాబోయే హోలీ పండుగను పురస్కరించుకొని 100శాతం నాచురల్ కలర్స్ వాడడాన్ని ప్రోత్సహించడానికి కాలేజ్ క్లబ్..డిపార్ట్మెంట్ ఆఫ్ బాటనీ ఆధ్వర్యంలో మనోచైతన్య వికలాంగుల వృత్తి శిక్షణ ఉపాధి కేంద్రం విద్యార్థుల ద్వారా ఎడ్యుకేటర్ స్వర్ణలత,ఉపాధ్యాయురాలు మంజుల ప్రకృతికి హాని కలిగించకుండా వివిధ రకాల పూలతో రంగుల తయారు చేసే విధానాన్ని వివరించారు.ఈ తరుణంలో వికలాంగ విద్యార్థుల తయారుచేసిన వివిధ రకాల దయానంద్దికా జీవితంలో ఉపయోగపడే వస్తువులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి మహాత్మాజ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ కళాశాల పెద్దపల్లి నుండి విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జి.సుబ్బారావు, ఇతర అధ్యాపకులు డాక్టర్ జి.శారద, డాక్టర్ డి.కిరణ్మయి, పి.శ్రీదేవి,బి.తిరుపతి,డాక్టర్ జి.రామకృష్ణ,టీఎస్కేసీ ఫుల్ టైం, మెంటర్ ఉషారాణి,డాక్టర్ వి.నరేష్, ప్రత్యూష, సుమలత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 9 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు మంగళవారం హాజరుపరుచగా 8 మందికి రూ.16 వేలు జరిమానా విధించారు.ఒక వ్యక్తి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారు.కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. .

## సంఘటన స్పృజన అభియాన్‌లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం మిర్జాపూర్ గ్రామంలో నిర్వహించిన 'సంఘటన సృజన అభియాన్'కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు టీ.రామ్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు.అనంతరం గ్రామ ప్రజలతో కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను ఆత్మీయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని వివరించారు.అలాగే ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులను కోరారు.గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యమని, గ్రామస్థులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహనతో ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించిన వారికి పుష్పాలు..

### ◆ లేనివారికి హెల్మెట్ పంపిణీ.. ◆ ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే 'అరైవ్–అలైవ్' రెండవ విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ టీ–జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ 'అరైవ్–అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని ప్రజలకు, వాహనదారులకు వివరించారు.హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించారు.అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్‌లు పంపిణీ చేసి, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సీపీ మాట్లాడుతూ, పోలీసులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చలాన్ విధిస్తారని తెలిపారు. అయితే చలాన్ వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని,కానీ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగితే గాయాలు గానీ,ప్రాణ నష్టం గానీ కలిగి మీకూ,మీ కుటుంబానికీ తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్‌ను సరిగా



ధరించి,సేఫ్టీ లాక్ బిగించి వాహనం నడపాలని తెలిపారు. మీ బంధువులు, స్నేహితులు లేదా పరిచయస్తులు ఎవరైనా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే వారికి కూడా హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని తెలియజేయాలని కోరారు.ప్రాణ భద్రత కోసం ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సై రమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### చట్టవ్యతిరేక చర్యలపై కట్టుదిట్టమైన చర్యలు

ఉండాలి.చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. 'అరైవ్–అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.రోడ్డు ప్రమాదాల వలన ప్రాణనష్టం జరగకుండా ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకురావాలి.రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో సమన్వయంగా పనిచేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి కారణాలపై విశ్లేషణ చేయాలి.గ్రామీణ రోడ్డు సేఫ్టీ కమిటీలతో సమావేశాలు నిర్వహించి,రోడ్డు సేఫ్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయాలి.రాబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుంది.పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లడం,పరీక్ష అనంతరం జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడం వరకు భద్రత కల్పించాలి. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, ఎద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరంగారెడ్డి, కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, ఎస్సైలు పాల్గొన్నారు.



## కరెంట్ అసిస్టెంట్ హెల్పర్ ను నియమించాలి

**కోనరావుపేట(జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండా, కమ్మరిపేట తండా, అజ్మీరా తండా గ్రామాలకు అస్టెంట్ హెల్ఫర్ ను నియమించాలని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్, జయరాం లు సెస్ ఏఈ దివ్యకు వినతి పత్రం ఇచ్చారు. నరేష్ నాయక్ మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో తరచూ కరెంట్ సమస్యలు ఓవర్ లోడ్ వల్ల వస్తాయని అన్నారు.గతంలో నియమించిన 5 గ్రామాలకు ఒకే ఒక్క కరెంట్ హెల్ఫర్ ఉండటంతో పనులు ఆలస్యం అవుతున్నాయని 3 గ్రామాలకు ప్రత్యేక అసిస్టెంట్ హెల్ఫర్ ను నియమించాలని కోరారు.

### ఇంటి సామాగ్రి నష్టపోయిన బాధితునికి కేకే మహేందర్ రెడ్డి ఆర్థిక సాయం

### 25 కిలోల బియ్యం అందించిన తహాశీల్దార్ సుజాత



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 24,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో హై వోల్టేజ్‌తో ఆటో డ్రైవర్ బెస్త మల్లేశంకు చెందిన ఇంటి విద్యుత్ వైర్లు, టీవీ విద్యుత్ షాక్‌తో పెలిపోయి ఇంటి సామాన్లు ఖాళీ ధ్వంసం అయ్యాయి. అదేవిధంగా గ్రామంలో మరో 12 ఇండ్లల్లో విద్యుత్ షార్ట్ షార్ట్యూతో విద్యుత్ మీటర్లు కాలిపోయి ఆర్థికంగా నష్టపోయారు. ఎల్లారెడ్డిపేట మండల తహాశీల్దార్ సుజాత మంగళవారం బాధితుడు బెస్త మల్లేశంకు 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. అదేవిధంగా సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి విషయం తెలుకొని ఫోన్లో బాధితుడు మల్లేశంతో మాట్లాడి ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ తరపున 10 వేల రూపాయాల నగదు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ద్వారా బాధితునికి పంపించారు. హై వోల్టేజి వల్ల మల్లేశం కుటుంబం రోడ్డున పడ్డారని వీరిని వెంటనే సెస్ అధికారులు, సంబంధిత అధికారులు పట్టించుకొని వీరి కుటుంబాలనికి నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, ఉప సర్పంచ్ జెజ్జరి దేవేందర్, ముదిరాజ్ దండు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, బండారి బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## చిన్నారిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 24,(జనంసాక్షి) :**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు కుల అహంకారం నెత్తికెక్కి చాకలి కుటుంబాన్ని దేవాలయ ప్రవేశం నిరాకరణ, కులహింస, శిశు హత్య అత్యంత దీనమైన చర్య అంటూ కుల అహంకార ద్రోహులను అరెస్టు చేసి కఠినంగా చట్టపరంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం కానాపురం లక్ష్మణ్ మాట్లాడుతూ మల్లన్న జాతర సందర్భంగా ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వారిని దేవాలయములో ప్రవేశించనివ్వకుండా అడ్డుకోవడం, వారిపై కుల పరంగా దాడి జరగడం ఆ హింసలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం విషాదకారమని దీన్ని ప్రతి ఒక్కరు ఖండించలన్నారు. చాకలి చంద్రకళ కుటుంబం పైన దాడి అమానుషమని మన సమాజానికి తీవ్రమైన మచ్చ అన్నారు. ఇది కేవలం ఒక క్రిమినల్ ఘటన మాత్రమే కాదు భారత రాజ్యాంగము హామీ ఇచ్చిన సమానత్వం, గౌరవం ఆరాధన, స్వేచ్ఛ, మానవ హక్కులపై జరిగిన తీవ్రమైన దాడి అన్నారు. చిన్నారిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం

◆రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారు ◆కొడంగల్ కి నిధులు కామారెడ్డి కి గొడవలు◆కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు ◆బీజేపీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి కి ప్రయత్నించిన నేపథ్యంలో గత మూడు రోజులు గృహనిర్బంధంలో ఉన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డికి మద్దతుగా ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాంపు కార్యాలయంపై దాడులు అన్యాయం, అక్రమం అని ఖండించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం షబ్బీర్ అలీ నీ అడ్డం పెట్టుకొని ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇకపై యుద్ధమే ఉంటుంది. అది రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారనీ అన్నారు. కొడంగల్ కి నిధులు తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి కామారెడ్డి కి గొడవలు తెస్తున్నారని అన్నారు. బీజేపీ తోనే తెలంగాణ అధివృద్ధి సాధ్యం అని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయమే గెలుస్తుందని జోస్యం చెప్పారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది

## ◆కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ◆ టిడబ్ల్యూజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

కరీంనగర్ **జనంసాక్షి**
సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు భాద్యతగా ఉండాలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ లకు టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ని ఫెడరేషన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టిడబ్ల్యూజెఎఫ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి గుండి కిరణ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.





# ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ

## ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రారంభంతో గ్రామీణ విద్యార్థులకు మేలుకలిగిస్తుంది:జిల్లా విద్యాధికారి కె.రాము..

జనం సాక్షి రాయికల్:
రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి విద్యార్థులకు జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ చేసారు. మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా డి ఈ.వో మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభంతో ప్రాథమిక విద్య మరింత బలోపేతం అవుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు ఎల్కేజీ, యూకేజీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటు లోకి తీసుకురావడం ద్వారా సమాన విద్యా అవకాశాలు కల్పించబడుతున్నాయని ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో, సమగ్ర ప్రణాళికలతో పనిచేస్తోందని వివరించారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, విద్యా సామగ్రి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల




ఆసక్తి పెంపొందించడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎమ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, సర్పంచ్ నల్లాల స్వామిరెడ్డి, ఎఎపిసి చైర్మన్ చిలుక విజయ, ఉపసర్పంచ్ చల్ల మహేష్ రెడ్డి, విడిసి చైర్మన్ చిలుక సంజీవ్, కార్యదర్శి నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపెల్లి సతీష్, ఉపాధ్యాయులు కొంగరి సాయికృష్ణ, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, పసుల సునీత, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవమాన భారంతో ఎస్సారెస్పీ కాలువలో

# దూకి మహిళా ఆత్మహత్య

**జగిత్యాల జిల్లా క్రైమ్ 25 జనంసాక్షి**
జగిత్యాల జిల్లాలోని నూక పెల్లి అర్బన్ కాలనీకి చెందిన ఓ మహిళ అవమాన భారంతో ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. పోలీసుల కథనం ప్రకారం నూకపల్లి అర్బన్ కాలనీకి చెందిన కనగాల లక్ష్మణ్ వెల్డింగ్ వర్క్ చేస్తూ అతని భార్య అనూష జగిత్యాలలో టైలరింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అనూష గతంలో తన తల్లి గారి గ్రామమైన కొలవెన్ను గ్రామము విజయవాడకు చెందిన శిరీష దగ్గర ఒక లక్ష రూపాయలను అప్పుగా తీసుకొని ఆర్థిక పరిస్థితులు బాగా లేక పోవడంతో కొంత సొమ్మును చెల్లించారు అయినా పూర్తి స్థాయిలో డబ్బులు కావాలని మంగళవారం ఉదయం 8:30 సమయంలో ఒక కారులో నలుగురు వ్యక్తులు శిరీషతోపాటుగా సతీష్ ఓంకార్ నౌషిత అనువారు డబ్బులు ఎప్పుడు చెల్లిస్తావని బూతులు తిడుతూ మానసికంగా వేధించి డబ్బులు కట్టకపోతే చావనైనా చావు అని తిట్టగా వారి వేధింపులను భరించలేక తీవ్ర మనోవేదనకు గురైన అనూష జగిత్యాల జిల్లాలకు ఆటోలో వెళుతూ మార్గ మధ్యలో రాజారాం గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాకతీయ కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భర్త లక్ష్మణ్ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల పోలీసులు తెలిపారు.

# మూడవ విడత సర్పంచులకు న్యాక్ కేంద్రంలో శిక్షణ తరగతులు

**జగిత్యాల జిల్లా క్రైమ్ 25 జనంసాక్షి**
జగిత్యాల జిల్లాలోని నూకపల్లి అర్బన్ కాలనీలో ఉన్న న్యాక్ కేంద్రంలో మూడో విడతలో భాగంగా ఎన్నికైన ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం ఎండపల్లి వెలుగటూరు మల్యాల కొడిమ్యాల మండలాలకు సంబంధించిన గ్రామ సర్పంచులకు ఉచిత శిక్షణ తరగతులను తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో గ్రామపంచాయతీ సర్పంచుల ఓరియంటేషన్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో జనవరి 19 నుండి ఫిబ్రవరి 28 వరకు బ్యాచుల వారీగా నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ కేంద్రంలో పంచాయతీ విభాగం జగిత్యాల జిల్లా కలెక్టర్ నిర్వాహణలో నిర్వహించారు. వీటిలో గ్రామ పంచాయతీకి సంబంధించిన పారిశుధ్యం, ఇంటి పన్ను, నీటి పన్ను, గ్రామ సభలు, ప్రజా పరిపాలనకు సంబంధించిన కార్యక్రమాలు, నీటి సరఫరా విభాగం, సర్పంచుల విధులు, నిర్వహణ, తదితర పరిపాలనకు సంబంధించిన అంశాలపై నిర్వాహకులు ఎంపీడీవోలు పి చిరంజీవి, వి రామకృష్ణ, ప్రేమ్ సాగర్, మండల పంచాయతీ అధికారులు మహేశ్వర్, భగవాన్ రెడ్డి, మధుసూదన్, ఏపీఓ ఏపీఓ సృజన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను సర్పంచులకు నిర్వహించారు.

# ప్రతిమ ఆసుపత్రి బస్సు సేవలను ప్రారంభించిన సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రతిమ ఆసుపత్రి ప్రత్యేక బస్సు సేవను ప్రారంభించారు. ప్రతి మంగళవారం కమాన్‌పూర్ నుంచి బయలుదేరే ఈ బస్సును గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య సేవలను పొందాలని ఆయన సూచించారు. ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రజలకు చేరువయ్యేలా తీసుకున్న ఈ చర్యను స్థానికులు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండి రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు సందీప్, నవీన్, సరిత సంపత్, సత్యమ్మ, రాజ్‌కుమార్, కుమార్, రాజు, సీనియర్ నాయకులు కిషన్‌రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు 36 ఎకరాల భూమి కేటాయింపు

**సాంకేతిక విద్యార్థుల కష్టాలకు ఇక సెలవు**

**శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్**



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి, ఉన్నత విద్యా విస్తరణకు దోహదపడే కీలక నిర్ణయాన్ని తెలంగాణ కాబినెట్ 36 ఎకరాల భూమిని శాతవాహన సాంకేతిక కళాశాలకు కేటాయించిందని శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... ఈ భూమిలో నూతన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ నిర్మాణం చేపట్టనున్నారని, ఈ కళాశాల ద్వారా హుస్నాబాద్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రానుందని తెలిపారు. సాంకేతిక విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుందని, స్థానిక యువతకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే కాకుండా, నూతన విద్యా కేంద్రంగా విద్యారంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని, అది ప్రాంతీయ అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ దీనికి సహకారం అందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ / ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మంత్రివర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో

# డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లందరికీ భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీ గౌస్ ఆలం తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. దృష్టి లోపం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడానికి డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ ఉచిత పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారంనాడు సీపీ, పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఇతర పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఈ సందర్భంగా మాట్లాడుతూ... డ్రైవర్ల భద్రతకు తమ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. “అరైవ్ అలైవ్” చొరవతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణానికి స్పష్టమైన కంటి చూపు చాలా ముఖ్యం, ప్రైవేట్ వాహనాలు, టిజిఆర్టిసి, ఆటోలు, భారీ వాహనాల డ్రైవర్లందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్, పరిసర ప్రాంతాల్లోని డ్రైవర్లందరూ ఫిబ్రవరి 27న కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లోని అస్త్ర కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఏసీపీ లు వెంకటస్వామి, విజయకుమార్, శ్రీనివాస్, శ్రీనివాస జి, రమేష్, సతీష్, రమేష్, ఇన్స్పెక్టర్లు రామ్ చందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పసి గుడ్డును తొక్కి చంపిన రాక్షసులను ఉరితీయాలి

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న**



గన్నేరువరం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపైన దాడి చేసి పసి పాప మృతికి కారణమైన రాక్షస నిందుతులను తక్షణమే ఉరి తీయాలని మానకొండూరు నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కో ఆర్డినేటర్, గన్నేరువరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మె ర గ్రామంలో మూడు రోజుల క్రితం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబం స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్ తో పాటుగా అగ్రకుల అహంకారులు రజకులను దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా దాడి చేసి సభ్య సమాజం తల దించుకునేలా రెండు నెలల పసి పాపను నిర్దాక్షణంగా కాలుతో తన్ని చంపినారు. ఇంతటి దారుణా హత్య చేసిన నిందుతులను పోలీసులు అరెస్ట్ చేయక పోవడం సిగ్గుచేటన్నారు. మూడు నెలల క్రితం కోదాడలో కర్ల రాజేష్ అనే మాదిగ యువకుడిని విచారణ పేరుతో లాకాప్ డెత్ హత్య చేసిన ఒక వర్గానికి చెందిన ఎస్ఐ ని ఇప్పటివరకు సస్పెండ్ చేయలేదు పైగా అక్కడి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వారి సామజిక వర్గానికి చెందిన ఎస్ఐ ని కాపాడడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. మరి నేను కిందినుండి వచ్చాను నాకు అన్ని తెలుసు అని చెప్పే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ విషయాలు మాత్రం తెలియడం లేదు.. దళితులు, బలహీన వర్గాల పైన నిత్యం దాడులు జరుగుతున్నాయని ఈ రాష్ట్రంలో ఎస్సి. ఎస్టి బిసి మైనారిటీ వర్గాలకు రక్షణ లేకుండా పోయింది, ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి నిందితులపైన కేసులు నమోదు చేయించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎం కప్ రాష్ట్ర యోగాసన పోటీల్లో కరీంనగర్ జిల్లా ఘన విజయం

**ఐదు పతకాలు కైవసం..**




కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి -24 ( జనంసాక్షి ) సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగాసనా పోటీల్లో కరీంనగర్ జిల్లా యోగ క్రీడాకారులు విజయం సాధించారు.హైదరాబాద్ లోని సరూర్నగర్ స్టేడియం లో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ ? యోగాసన రాష్ట్ర స్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చి 5 పతకాలు సాధించారు. బాలుర 19 సంవత్సరముల విభాగంలో పి. దీపక్ బంగారు పతకం జె. అశ్విత్ రజిత పథకం, టి . హర్షిత్ బాలాజీ రజిత పథకం సాధించగా అండర్ 25 పురుషుల విభాగంలో రాహుల్ బంగారు పథకం, ఎం. చరణ్ తేజ రజిత పథకం, జి. అభిషేక్ గౌడ్ కాంస్య పథకం సాధించగా బాలికల భాగంలో సహస్ర లక్ష్మి అత్యంత ప్రతిభ కనబరిచి త్రుటిలో పథకాన్ని కోల్పోవడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ వి. శ్రీనివాస్ తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, యోగ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు జె. మనోహర్ కుమార్, జిల్లా యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సిద్దారెడ్డి, గుంటి రామకృష్ణ, కోశాధికారి స్వరూప చారి, జనగామ సత్యనారాయణ శిక్షకులు వి.కిష్టయ్య, రాజు, పి . మల్లేశ్వరి, ఆనంద కిషోర్, వీణ తదితరులు అభినందించారు.

## త్వరితగతిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు: ఎస్ఈ

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి–24 ( జనంసాక్షి ) రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులు గరిష్ట స్థాయిలో మంజూరు చేసినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి గంగాధర్ తెలిపారు. కరీంనగర్ పరిధిలో డిసెంబర్ నెల నుండి ఇప్పటివరకు మొత్తం 237 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. పంటల కోత కాలం ముగియడంతో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన అత్యధిక సంఖ్యలో సర్వీసులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.కొత్త వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో వేగం కొనసాగుతుందని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర అవసరమైన మెటీరియల్ సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.వ్యవసాయ రంగానికి విద్యుత్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అధికారుల సమన్వయం మరియు సత్వర చర్యల ఫలితంగా సర్వీసుల మంజూరు ప్రక్రియ వేగవంతమైందని ఎస్ఈ తెలిపారు.

## హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర అడహాక్ కమిటీ చైర్మన్‌గా కౌశిక్ కుమార్

**హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల**



కరీంనగర్ టౌన్ -ఫిబ్రవరి -24 (జనంసాక్షి) హిందూ ఉపాధ్యాయ సమితి తెలంగాణ రాష్ట్ర అడహాక్ కమిటీ చైర్మన్‌గా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం ఆరేపల్లి జెడ్పీహెచ్ఎస్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మంతెన కౌశిక్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో శివ స్వామి ఆధ్వర్యంలో జరిగిన హైందవ కార్యక్రమంలో సమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ దేగల మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంస్థ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కౌశిక్ కుమార్ కృషి చేయాలని కోరారు. అనంతరం కౌశిక్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని, రాష్ట్రవ్యాప్తంగా సమితి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భక్తి మండలి అధ్యక్షులు కుంకు బాలాజీ, ప్రముఖ హిందూ నాయకులు శివాజీ నాగలింగం, మధు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.